క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల తనిఖీ



ఉలవపాడులో పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ శోభిక

ఉలవపాడు: స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కందుకూరు సబ్ కలెక్టరు శోభిక శుక్రవారం తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 13 వతేదిన జరిగే ఎమ్మెల్సీల ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నామన్నారు. తహసీల్దార్ హుసేన్ బాష, ఎంపీడీఓ చెంచమ్మ, ఎస్సై త్యాగరాజు ఉన్నారు.

హనుమంతునిపాడు: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ బూత్‌లను శుక్రవారం స్థానిక తహసీల్దార్ ఎస్. హరిబాబు పరిశీలించారు. 16, 28 నంబర్ గల పోలింగ్ బూత్‌లల్లో అన్ని వసుతులు ఉన్నాయా లేవాని పరిశీలించారు. కరెంట్, ఫర్నిచర్, నీటి వసతి, ఉన్నవా లేవని పరిశీలించారు. మండలంలో పట్టభద్రులు 632 మంది, ఉపాధ్యాయులు 21 మంది ఓటు వినియోగించు కుంటారన్నారు. ఆర్ఐ లావణ్య, వీఆర్వో వెంకటస్వామి, వీఆర్ఏ జ్యోతి ఉన్నారు.

ఓటరు స్లిప్పులు తీసుకోండి

సీఎస్‌పురం: ఎమ్మెల్సీ ఓటర్లు ఓటరు స్లిప్పులను తీసుకోవాలని తహసీల్దార్ ఎ. బాలకిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న ఎమ్మెల్సీ ఎన్నిక జరగ నున్నందును బీఎల్వోల ద్వారా ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు బీఎల్వోలను సంప్రదించి ఓటరు స్లిప్పులను తీసుకోవాలని తెలిపారు.

డయాలసిస్ బాధితునికి పింఛను అందజేత



పింఛను అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్

సింగరాయకొండ: మండలంలోని పాకల సచివాలయం-1 పరిధిలో నివసిస్తున్న అక్కుదాసు చెన్నయ్య కిడ్నీల సమస్యతో బాధపడుతూ గుంటూరు ఆస్పత్రిలో డయాలసిస్ చేయించు కుంటున్నారు. ఇతని పరిస్థితి తెలుసుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్ శివకృష్ణ తన సొంత ఖర్చులతో గుంటూరు వెళ్లి చెన్నయ్యకు రూ.10 వేల పింఛను అందజేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్‌ను చెన్నయ్య కుటుంబసభ్యులు, తోటి ఉద్యోగులు, గ్రామస్తులు అభినందించారు.

వాహ్..వలంటీర్



పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సత్యకీర్తి

పీసీపల్లి: మండల పరిధిలోని నేలపాటి పల్లికి చెందిన నేలపాటి అడివయ్య ఆరోగ్యరీత్యా చెన్నైలో చికిత్స పొందుతున్నాడు. కాగా అతనికి రావాల్సిన మార్చి నెల పింఛన్ నగదును వలంటీర్ తాతపూడి సత్యకీర్తి చెన్నైకి వెళ్లి అందజేశారు. పింఛన్‌దారుడు అడివయ్య కృతజ్ఞతలు తెలియజేసి వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి జగన్ మరలా సీఎం కావాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

సింగరాయకొండ: ఈనెల 13వ తేదీ నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తహసీల్దార్ సిహెచ్ ఉష తెలిపారు. మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లు 2,306 మంది కాగా, ఉపాధ్యాయ ఓటర్లు 198 మంది, పట్టభద్రుల ఓటర్లు 2,108 మంది ఉన్నారని వివరించారు. శుక్రవారం శానంపూడిలో ఓటరు సమాచార పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ పర్యవేక్షించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని పోలింగ్ బూత్‌లను ఆమె పరిశీలించారు. ఆర్ఐ తన్నీరు తిరుమలరావు, జూనియర్ అసిస్టెంట్ నవీన్, అశోక్ ఉన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి



కనిగిరి: మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ గఫార్, వేదికపై ఎంపీపీ ప్రకాశం, రంగనాయకులరెడ్డి



ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డితో చర్చిస్తున్న పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రకటించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖరరెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు స్థానిక వైఎస్సార్ భవన్‌లో శుక్రవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగ నాయకులరెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ వార్డుల్లోని ప్రతి గ్యాడ్యుయేట్ ఓటర్‌ను కలవాలన్నారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ శ్యాం ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్ర శేఖరరెడ్డిల విజయానికి ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, శ్రీరాం సతీష్, ఎస్కే జిలానీ మాట్లాడుతూ 23 నెంబర్ బూత్‌లో ఉపాధ్యాయుల ఓటర్లు వేయాల్సి ఉంటుందని తెలిపారు. వైస్ చైర్మన్ రాచపుడి మాణిక్యరావు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు దేవకి రాజీవ్, గోవర్ధన్‌రెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, రామసబోయిన శ్రీను, ఖాజా, పెన్నా ఏడుకొండలు, డాక్టర్ రసూల్, దేవరాజ్, జానీ, అబ్రహం లింకన్, సుబ్బారెడ్డి, అరుణోదర్, కంటు గురవయ్య, మీరావలి, శ్రీ హరిరెడ్డి, నక్కా రామకృష్ణా, కృష్ణారెడ్డి, ముకరంజి, రామసుబ్బారెడ్డి, యోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. చెంచులు, దాసరి మురళి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలపై పట్టణంలోని పలు వార్డుల్లో చైర్మన్ గఫార్ ఇంటింట ప్రచారం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రసూల్, సచివాలయం కన్వీనర్ నాగూర్‌వలి, గృహ సారథులు నాగూర్‌బీ, భారతీ, రెహమాన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పామూరు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డిలను గెలిపించాలని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. పామూరు ప్రయివేటు పాఠశాలలతో పాటు మండలంలోని నుచ్చుపొద, ఇనిమెర్ల గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికలకోసం పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓట్లకోసం వారు ముమ్మర ప్రచారం నిర్వహించారు. యాదాల వెంకట సాయి కిరణ్, నాయబ్ రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, చాంద్‌బాషా, ఖాదర్‌బాషా, శ్రీరాం శ్రీనివాసులు, పోతల రమేష్, బాలిరెడ్డి పాల్గొన్నారు.

కందుకూరు అర్బన్: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని వైఎస్సార్ సీపీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి శుక్రవారం కలిసి ఎన్నికల గురించి చర్చించారు. కందుకూరు నియోజకవర్గంలో ఓటర్లు ఎక్కువగా నమోదు చేసుకున్న కారణంగా పోలింగ్ స్టేషన్ల సంఖ్య పెరిగింద తెలిపారు. ఈ నెల 13వ తేదీ ఎన్నికల రోజు పోలింగ్ ఏ జెంట్ల నియమాకానికి సంబంధించి చర్చించారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ ఎక్కువ సంఖ్యలో పట్టభద్రులు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేయించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా బ్యాలెట్ నమూనాలో 2వ క్రమ సంఖ్యలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి పేరు ఎదురుగా మొదటి ప్రాధాన్యత -1 ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు.

లింగసముద్రం: ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ డా.చెన్ను నళినీ పద్మ కోరారు. శుక్రవారం ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్యతో కలిసి లింగసముద్రంలో శ్యాంప్రసాద్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్టారెడ్డి, సర్పంచ్‌లు పులి పెదరాఘవులు, దామా సీతారామయ్య, మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, మాచేపల్లి మాల్యాద్రి, కేశంరెడ్డి క్రిష్టారెడ్డి, బత్తిన మధు, చీమల శ్రీను, కల్లగుంట వీరప్రసాద్ పాల్గొన్నారు.

కందుకూరు అర్బన్: పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జాజుల కోటేశ్వరరావు, ముప్పవరపు కిషోర్, ఎస్.కె. రఫీ, రావులకొల్లు బ్రహ్మానందం, గణేషం గంగిరెడ్డి, నగళ్ల నారయ్య, రహీం, చనమాల కోటేశ్వరరావు, మస్తాన్, రమణయ్య, పరిశుద్ధరావు, కృష్ణారెడ్డి, మనోహర్, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస దీక్షలు, అన్వర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేతో ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి భేటీ

గుడ్లూరు: వైఎస్సార్ సీపీ తరపున తూర్పు రాయల సీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు 1వ ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ కోర్సిపాటి బాపిరెడ్డి, ఎంపీపీ పులి రమేష్, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ గాజుల కిషోర్, రామాయపట్నం పోర్టు అభివృద్ధి కమిటీ చైర్మన్ నక్కల శ్రీనివాసులు కోరారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. నక్కల రామక్రిష్ణ, బిల్లా రమణయ్య, మాజీ సూర్యనారాయణ, నాయకులు పాటి వెంకటేశ్వర్లు, రామాల మాధవరెడ్డి, గొర్ల రమేష్, బ్రహ్మయ్య, చిట్టేల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

హనుమంతునిపాడు: ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వ వహించిన వారి పై శాఖ పరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి (డీఎంఅండ్‌హెచ్ఓ) ఎస్.రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆస్పత్రిలో ల్యాబ్‌ను, మందుల గదిని, రోగుల బెడ్స్, ఆపరేషన్ గదిని పరిసరాలు పరిశీలించారు. రోజు వారి ఓపీలు, సిబ్బంది హాజరు, వివిధ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య ఉపకేంద్రలోని ఎంఎల్ హెచ్‌పీలో విధులు సక్రమంగా నిర్విహిస్తున్నారాలేదని అడిగి తెలుసుకన్నారు. ఉప ఆరోగ్య కేంద్రాల్లో ఏఎన్ఎంలు, ఆశలు సక్రమంగా ఉంటున్నారా లేదా, పీహెచ్‌సీలో 62 రకాల పరీక్షలు చేయాలని, 172 రకాల మందులు ఉండాలన్నారు. మందులు అన్నిరకాలు ఉన్నాయా లేవని పరిశీలించారు. ల్యాబ్‌లో పరీక్షలు చేస్తున్నారాలేదాని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మండల కేంద్రాల్లోని ఆస్పత్రిలో డాక్టర్లు, సిబ్బందిని కొరత లేకుండా ఉన్నారని చెప్పారు. 24 గంటలు ఆస్పత్రి వైద్యులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. స్టాఫ్ నర్సులు డ్యూటీల ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. ఎంఎల్ హెచ్‌పీలు ఉపకేంద్రాల పరిధిలోనే ఇళ్లు అద్దెకు తీసుకొని ఉండాలన్నారు. ప్రభుత్వం ఇంటి అద్దె కూడా ఇస్తుందన్నారు. డాక్టర్లు మూరక ప్రతాపురెడ్డి, సందీప్, సీహెచ్‌ఓ కేవి చెన్నయ్య, సిబ్బంది ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలతో ప్రజాదరణ

పామూరు: వ్యాధులకు మెరుగైన వైద్యసేవలు అందించడంతోపాటు వైద్యశాలలో ప్రసవాలు నిర్వహిస్తూ ప్రజాదరణ చూరగొనాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని బొట్లగూడూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులు, హాజరు పట్టీని పరిశీలించారు. అనంతరం మోపాడు గ్రామంలో 104 వాహనంద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించి మందుల నిల్వలు, వాహన నిర్వహణపై చర్చించారు. డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ హరిబాబు, వైద్య సిబ్బంది ఉన్నారు.

దోమల లార్వాలను నిర్మూలించండి

జరుగుమల్లి(సింగరాయకొండ): దోమల లార్వాలను సకాలంలో నిర్మూలించి ప్రజలకు దోమల బెడద లేకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జ్ఞానశ్రీ సూచించారు. జరుగుమల్లి మండలంలోని తూమాడు గ్రామ పంచాయతీ అరుంధతి నగర్ కాలనీలో శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. డాక్టర్ జ్ఞానశ్రీ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ తిరిగి తొట్లు, డ్రమ్ముల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సూచించారు. ఏఎంఓ నాగార్జున, సబ్ యూనిట్ అధికారి చందు, సాగర్, సీహెచ్‌ఓ వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ వై.సురేష్, ఏఎన్ఎం శ్రావణి, ఎంఎల్‌హెచ్‌పీ అనూష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లవరప్పాడు ఎంపీటీసీ నాగయ్య మృతి



ఎంపీటీసీ దామచర్ల నాగయ్య

టంగుటూరు: టంగుటూరు మండలంలోని మల్లవరప్పాడు గ్రామ వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సభ్యుడు దామచర్ల నాగయ్య(39) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం పొలానికి వెళ్లిన సమయంలో ఆయాసంగా ఉందని ఇంటికి వచ్చిన ఆయన కాసేపటికే గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఫోన్‌లో పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

జగనన్న కాలనీలో చిల్లచెట్ల తొలగింపు



చిల్లచెట్ల తొలగింపును పర్యవేక్షిస్తున్న అశోక్‌బాబు

టంగుటూరు: స్థానిక ఆలకూరపాడు రోడ్డులోని జగనన్న కాలనీలో చిల్లచెట్లను వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు తన సొంత నిధులతో తొలగింపజేశారు. గృహాలు నిర్మించుకునేందుకు అసౌకర్యంగా ఉందని లబ్ధిదారులు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించారు. జేసీబీతో చిల్లచెట్లు మొత్తం తొలగించి శుభ్రం చేయించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బీనీడి ఉదయకుమార్, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, దేవూరి ల్యాబు రమణయ్య, గొల్లపూడి సునీత తదితరులు పాల్గొన్నారు

104 పొగాకు బేళ్లు తిరస్కరణ

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం 104 పొగాకు బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురైనట్లు వేలం నిర్వహణాధికారి రామారావు తెలిపారు. పోలిరెడ్డిపాలెం, దాదానాయుడుపాలెం, పెట్లూరు, కొండపి, దాసిరెడ్డిపాలెం గ్రామాల రైతులు 707 బేళ్లను విక్రయానికి ఉంచగా 583 కొనుగోలయ్యాయి. పొగాకు అత్యధిక ధర కేజీ రూ.200 పలకగా, అత్యల్ప ధర రూ.194, సరాసరి ధర 198.45 రైతులకు దక్కింది.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

వెలిగండ్ల: ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ ఏడీఏ ఈవీ రమణ అన్నారు. మండలంలోని హుస్సేన్‌పురం ఆర్‌బీకేలో రైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ యంత్రసేవా పథకం కింద రైతులకు 50 శాతం సబ్సిడీపై యంత్ర పరికరాలు అందిస్తున్నామన్నారు. ఈ క్రాప్ అభ్యంతరాలు స్వీకరిస్తున్నామని, తుదిజాబితాను ఆయా ఆర్‌బీకేల్లో ప్రకటిస్తామన్నారు. వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. వ్యవసాయాధికారి ఎస్. రంగకృష్ణ, ఆర్‌బీకే ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుండాలి



గృహసారథి నివాసంలో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: ప్రజా సమస్యల పరిష్కారంలో గృహసారథులు ముందుండాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సూచించారు. శుక్రవారం టంగుటూరు మేజర్ పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ గృహసారథి ఆత్మకూరి రాజాబాబు నివాసంలో కాఫీ విత్ గృహ సారథి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ.. క్లస్టర్ల పరిధిలోని ప్రజలకు వలంటీర్ల సహాయంతో సేవలందించాలని సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే అధికారులకు వివరించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున రజకులు హాజరై వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు రాజకీయ పార్టీల నాయకులు తమను ఓట్ల కోసం వాడుకున్నారని, జగనన్న ప్రభుత్వంలో తమ ఇంటి వద్దకే నాయకులు, అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీనీడి ఉదయకుమార్, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ, వైఎస్సార్ సీపీ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, శివాలయం ట్రస్టు చైర్మన్ గొల్లపూడి సునీత, దేవూరి రవణయ్య, రాయి వెంకటేశ్వర్లు, గృహసారథి ఆత్మకూరి రాజాబాబు, యాసిన్, వెల్డన్ శ్రీనివాస్, 4వ సచివాలయం కన్వీనర్ శిఖా దినకర్, ఆర్య వైశ్య నాయకులు పేరూరి కమలాకర్, ఎంపీటీసీలు ప్రభుదాసు, బొడ్డు వాసంతి, కోఆప్షన్ మెంబర్ షేక్ నజీర్, బిళ్లా అనీల్, ముద్రగడ్డ రాజశేఖర్, చక్కా రాజేశ్వరరావు, దాసరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయిస్తున్న చైర్మన్ గఫార్



వైద్య సిబ్బందితో సమీక్షిస్తున్న డీఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగించారు. దోమలవ్యాప్తి చెందకుండా తక్షణ చర్యగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కాలువల్లో బ్లీచింగ్, ఫినాయిల్ చల్లించారు. ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు డాక్టర్ రసూల్, తిరుపతయ్య, నాగూర్‌వలి, రహిమాన్, నాగూర్‌బీ, భారతి పాల్గొన్నారు.

సీఎస్‌పురం: వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని డీఎం అండ్‌హెచ్ఓ ఎస్. రాజ్యలక్ష్మి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. వైద్యశాలలో మందులు, రక్త పరీక్షలు, వైద్య సిబ్బంది, వైద్యశాలకు వచ్చే పేషెంట్ల వివరాలు తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితి గురించి సమీక్షించారు. కనిగిరి డిప్యూటీ డీఎంహెచ్ఓ ఎ. సృజన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎస్. మురళి, సీహెచ్ఓ వెంగయ్య, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా



పదో తరగతి ఫేర్‌వెల్ సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎస్.హరిబాబు



పదో తరతి బాలికల నృత్యాలు

హనుమంతునిపాడు: పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణతో ప్రతిభ కనబరుస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని తహసీల్దార్ ఎస్. హరిబాబు అన్నారు. శుక్రవారం హనుమంతునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం బి.సుబ్బారావు, ఎస్సై క్రిష్ణపావని విద్యార్థులకు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సూచనలు సలహాలిచ్చారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు డాన్సు కార్యక్రమాలు, పాటలు సూపరలను అలరించాయి. అనంతరం పలు ఆటలపోటీలు, వివిధ సబ్జెక్టలో ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఎస్సై జి. క్రిష్ణపావని, ఆర్ఐ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్షయ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ

సింగరాయకొండ: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 25 మంది క్షయ బాధితులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. క్షయ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే మందులతో నయం చేసుకోవచ్చన్నారు. డాక్టర్ ఉజ్వల, డాక్టర్ శ్రీకాంత్, టిబి సూపర్‌వైజర్ నిస్సార్, సిహెచ్‌ఓ సోమేశ్వరరావు, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్‌ఆలీ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

హనుమంతునిపాడు: పీఎంఏవై కింద నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరత గతిన పనులు పూర్తి చేయాలని ఎంపీడీఓ ఎం. క్రిష్టారావు అన్నారు. శుక్రవారం హనుమంతాపురం, ఉమ్మనపల్లి, పెద్దగొల్లపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఇళ్లపనులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టిని లబ్ధిదారులు వెంటనే పనులు మొదలు పెట్టి నిర్మాణాలు చేపట్టాలన్నారు. పనులు మొదలు పెట్టిన లబ్ధిదారునికి ప్రభుత్వం వెంటనే బిల్లులు జాప్యం జరగకుండా వస్తాయన్నారు. కార్యదర్శి డేవిడ్, వీఆర్వో సుబ్బయ్య, ఆశ వర్కర్లున్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

మర్రిపూడి: మండలంలోని గార్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం చలువాది పద్మావతి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వాసవీక్లబ్ గవర్నర్ వెలుగు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాబోయే పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం వాసవీ వనిత క్లబ్ ప్రెసిడెంట్ కోట సుధారాణి 42 మంది 10వ తరగతి విద్యార్థులకు రూ.8 వేల విలువ చేసే ఫైల్ ఫోల్డర్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణయ్య, ఎస్కే గౌస్‌బాషా, ఎస్‌వీఎల్ నారాయణ, రమాశ్రీ, రమాదేవి, శశికళ, నారాయణ, ఆలీ పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం తగదు

గుడ్లూరు: పన్ను వసూళ్ల విషయంలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా ఉండవద్దని డివిజనల్ పంచాయతీ అధికారి క్రిష్ణమోహన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పన్నులు వసూలుపై మండలంలోని 24 గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం జరిగింది.

ఉప సర్పంచ్ పై దాడి

సీఎస్‌పురం: ప్రభుత్వ బోర్ నుంచి గ్రామస్తులకు నీటి సరఫరా ఇచ్చే విషయం పై గొడవ జరిగి ఉప సర్పంచ్ పై దాడికి పాల్పడిన సంఘటన మండలంలోని ఆశంవారిపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ప్రభుత్వం వారి బోర్ నుంచి గ్రామానికి నీటి సరఫరా ఇచ్చేందుకు పంచాయతీ తీర్మానంతో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ మిరియం వెంకటేశ్వర్లు శుక్రవారం సాయంత్రం బోర్ వద్దకు వెళ్లారు. అయితే ఇప్పటి వరకు ఆ బోర్ ను వాడుకుంటున్న మిరియం మల్లికార్జున, కొల్లా విజయమ్మ, లక్ష్మీ దీనికి అడ్డు చెబుతూ ఉప సర్పంచ్ మిరియం వెంకటేశ్వర్లు పై కర్రతో దాడి చేయడంతో మిరియం వెంకటేశ్వర్లు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు మిరియం వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు మిరియం మల్లికార్జున, కొల్లా విజయమ్మ, లక్ష్మీ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గాయ పడిని మిరియం వెంకటేశ్వర్లును పామూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు చెప్పారు.

వివిధ శాఖల అధికారులతో సమీక్ష

హనుమంతునిపాడు: మండల లెవల్ అధికారులతో ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. తహసీల్దార్ హరిబాబు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా ప్రతి మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన జరిగే నష్టాలు, కష్టాలను గురించి తల్లిదండ్రులు చెప్పాలన్నారు. ఎస్సై క్రిష్ణపావని వీఆర్వోర్డీ షెరీఫ్, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూ ఏఈ, కార్యదర్శులు తదితరులున్నారు.

డంపింగ్ యార్డులు ఉపయోగించుకోండి

సీఎస్‌పురం: పారిశుద్ధ్య కార్మికులు డంపింగ్ యార్డ్ లను ఉపయోగించు కోవాలని ఎంపీడీఓ ఈశ్వరమ్మ అన్నారు. చింతపూడు, కంభంపాడు పంచాయతీల్లోని డంపింగ్ యార్డులను శుక్రవారం ఆమె పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులు తాము సేకరించిన తడి, పొడి చెత్తను విడి విడిగా ఉంచాలని చెప్పారు. అనంతరం చింతపూడిలో జరుగుతున్న డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈఓపీఆర్డీ సుందరరామయ్య, వైఎస్సార్ సీపీ నాయకుడు ముప్పాళ్ల వసంతరాజు పాల్గొన్నారు.